మండలి ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-వేంపల్లె: శాసన మండలి ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎన్నికల అధికారి రవిచంద్రారెడ్డి తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించిన వేంపల్లెకు చేసిన పోలింగ్ సామాగ్రిని ఆదివారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పశ్చిమ రాయ లసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబం ధించి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ సామాగ్రిని పరిశీలించామన్నారు. సోమవారం రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జరుగుతు న్నడంతో వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ బూతులను ఏర్పాటు చేశామన్నారు. వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ బూత్ లు ఉన్నట్లు చెప్పారు. వాటిలో 1 ఉపాధ్యాయు ఎమ్మెల్సీ కి, పట్టభద్రుల ఎమ్మెల్సీకి 2 బూతులు ఉన్నట్లు చెప్పారు. దాదాపు 20 మంది సిబ్బంది పోలింగ్ బూత్ ల వద్ద విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 3 పిఓలు, ఏపిఓలు 3,ఓపిలు 5, మైక్రో అబ్జర్వర్ 3 ఉన్నట్లు చెప్పారు. 2 పెద్ద బ్యాలెట్ బాక్స్ లు 1 చిన్న బ్యాలెట్ బాక్స్ లు పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. పోలీసు బందోబస్తు కూడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సామగ్రి పూర్తిగా ఆయా కేంద్రాలకు తరలించడం జరిగిందని చెప్పారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి కొరత లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. పోలింగ్ బూత్‌లను పరిశీలించిన వారిలో ఆయన వెంట ఎస్ఐ తిరుపాల్‌నాయక్ ఉన్నారు.

పోలింగ్ వద్ద భద్రతపై అధికారుల సమీక్ష

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మరియు గ్రాడ్యుయేషన్ పశ్చిమ, రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ నేడు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు జరుగబోవు ఎన్నికల సందర్భంగా ఎన్నికల అధికారులు తహశీల్దార్ కిశోర్‌కుమార్ రెడ్డి, మండల ఎంపీడీఓ వెంగ మునిరెడ్డిలు కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల్లో ప్రత్యేక భద్రతపై ఓటరుకు ప్రత్యేక ఏర్పాట్లు, వారికి ఏజెంట్లకు ఏర్పాట్లు ఎన్నికల నిబంధనల ప్రకారమే నిర్వహించారు. ఓటు హక్కు కలిగి ఉన్నవారు ఏజెంట్లుగా ఉండాలని, ఉపాధ్యాయుల ఓట్లు 87 ఉపయోగించుకునేందుకు రంగం సిద్ధం చేసినట్లు, గ్రాడ్యుయేషన్ ఓట్లు 887 ఓట్లు ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100మీటర్ల వరకు 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కొత్త వ్యక్తులు, ఓటు లేని వారు అనవసరంగా తిరిగిన, డబ్బులను, మద్యం పంపిణీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఇఈపీఆర్ధి జానకిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చల్లపోసిన ఒంటిమిట్ట గ్రామ ప్రజలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒక నెల నుంచి ఒంటిమిట్ట గ్రామంలో చాలా మంది చిన్న పిల్లలకు అమ్మ వారు, పెద్దలకు అమ్మవారు పోయడంతో ఆదివారం నడివీధి గంగమ్మకు గ్రామ ప్రజలు బోనాలతో చల్లపోసి మా ఊరు చల్లంగా ఉండాలంటూ పసి బాలల పాటు పచ్చగా పాడిపంటలతో సుభసంతోషాలతో వర్ధిల్లాలంటూ నడివీధి గంగమ్మకు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ మెంబర్లు మాట్లాడుతూ ఒంటిమిట్టలో జాతర కొన్ని దశాబ్దాల నుంచి చేస్తున్నామని పవిత్రంగా ఈ జాతర జరుగుతుందని మండలంలోని ప్రజలందరు జాతరకు వచ్చి గంగమ్మ తల్లి ఆశీస్సులు తీసుకొని ఆమె కృపకు పాత్రులు కావాలని కోరారు. వేకువజామున పూలమాలలతో బండారుతో నడివీధి గంగమ్మకు అలంకారం చేశారు. గ్రామంలోని మహిళలు, పిల్లలు పోటీపడి గంగమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నడివీధి గంగమ్మ గ్రామజాతర కమిటీ మెంబర్లు అంగడాల వెంకటసుబ్బయ్య, ఉగ్గరారపు వెంకటరమణ, పసుపులేటి మల్లికార్జున, మాదా శీను, మన్నేరు చెంచయ్య, పత్తి కృష్ణయ్య, దాది కృష్ణమూర్తి, మాదా వెంకటసుబ్బయ్య, పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

వ్యవసాయ విస్తీర్ణం తగ్గిపోవడం ప్రమాదకరం: తులసిరెడ్డి

విశాలాంధ్ర- వేంపల్లె: రోజురోజు కు వ్యవసాయ సాగు విస్తీర్ణం తగ్గిపోవడం అత్యంత ప్రమాదకరమని కాంగ్రెస్ మీడియా ఇన్‌చార్జ్ తులసిరెడ్డి హెచ్చరిం చారు. వేంపల్లె కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి గిట్టుబాటు ధర లభించని కారణంగా వ్యవసాయోత్పత్తులు కూడా తగ్గిపోతున్నాయన్నారు. దీని వల్ల క్రమేణా వ్యవసాయం సంక్షోభానికి దారితీస్తుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. 2022-23 రబీ సీజన్‌లో రాష్ట్రంలో 57.30లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయాల్సి ఉండగా48.52లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగయ్యాయని ఆయన వివరించారు. దీని బట్టి చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా 10.78లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గిందని వెల్లడించారు. వరి, దిగుబడన్నూల 7శాతం, పప్పు దినుసులు 25శాతం, నూనె గింజల ఉత్పత్తి 14శాతం తగ్గిందని తెలిపారు. మున్ముందు పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆహార సంక్షోభం ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. వ్యవసాయానికి ప్రధానమైన ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి రంగాల పట్ల వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం పాటిస్తుందన్నారు. ఈ రెండు అంశాలకు బడ్జెట్‌ను తగ్గించడం కూడా ప్రధాన కారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి రంగానికి 15శాతం నిధులు కేటాయించిన విషయాన్ని తులసిరెడ్డి గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి 5శాతం కాగా, ఖర్చు 2.5శాతం కావడం శోచనీ యమన్నారు. 2019-20లో సాగునీటి రంగానికి రూ.13139కోట్లు కేటాయిం చి, అందులో 40శాతం అనగా రూ.5335 కోట్లు ఖర్చు చేసిందన్నారు. తర్వాత సంవత్సర కాలంలో కూడా అంతే ఖర్చు చేయగా పర్యవసానంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం నత్తనడక సాగుతోందన్నారు.2019-20లో వ్యవసాయరంగానికి రూ.18328 కోట్లు కేటాయించి రూ.7020కోట్లు అనగా 38శాతం ఖర్చు చేశారని తెలిపారు. ప్రస్తుతం రాబోవు కాలంలో అగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ, సాగునీటి రంగాలకు గణనీయంగా పెంచాలని, ఆ మేరకు ఖర్చు చేయాలని వైసీపీ ప్రభుత్వానికి సూచించారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి అవసరమైతే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

జగన్ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమైన స్కీం కార్మికులు

17న చలో అసెంబ్లీకి తరలిరావాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు స్కీం వర్కర్లకు అమలు చేయాలని, ఆశ అంగన్వాడీ మధ్యాహ్నం కార్మికులపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని కోరుతూ మార్చి 17న చలో అసెంబ్లీ నిర్వహించి మహోధ్యమ కార్యక్రమాన్ని స్కీం కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే. లలితమ్మ, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సుభాషిణిలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక హెరాల్డ్‌పేట భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు అంగన్వాడీలకు తెలంగాణలో ఇస్తున్నవేతనం కంటే అదనంగా వెయ్యి పెంచుతామని చెప్పి, నేడు తెలంగాణ రాష్ట్రం కంటే 2000 తక్కువ వేతనాలు చెల్లిస్తు మాట తప్పారన్నారు. కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేస్తూ జీవో ఇచ్చిందని, జగన్ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫుడ్ కమిషనర్ ప్రతాప్ రెడ్డి పరిశీలనల పేరుతో మానుకోవాలని చిరుద్యోగులపై ఏటికారంగా మాట్లాడడం మానుకోవాలని, చేతైతే అంగన్వాడీ సెంటర్లలో, మధ్యాహ్న భోజనం పిల్లలకు పెట్టే మెను సరుకులు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కనీసం నెల నెల వేతనాలు కూడా చెల్లించలేని దౌర్భాగ్య పరిస్థితికి జగన్ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేరుతో మహిళల శానిటరీ నేప్కిన్స్ పై కూడా పన్నులు వేస్తూ, పెట్రోల్ డీజిల్,గ్యాస్ ధరలను రోజురోజుకీ పెంచుతూ నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచుతుందని విమర్శించారు. ఫేస్ యాప్ రద్దు చేయాలని, సైకిల వేధింపులు కక్ష సాధింపు చర్యలు మాను కోవాలని డిమాండ్ చేశారు. స్కీం కార్మికులందరికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, 62 సంవత్సరాలకు వయో పరిమితి పెంచి ,రిటైర్మెంట్ బెనిఫిట్స్, పీఎఫ్, ఈఎస్ఐ పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జి.వేణు గోపాల్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసి. బాదుల్లా, జిల్లా సమితి సభ్యులు వి.చంద్రశేఖర్, ఎస్ మంజుల,శంకరమ్మలు పాల్గొన్నారు.

తాటి ముంజలు వచ్చేశాయ్..

విశాలాంధ్ర- పులివెందుల: వేసవి సీజన్ ప్రారంభం కావడంతో తాటి ముంజలు కూడా మార్కెట్‌లోకి వచ్చేశాయి. ప్రకృతి వరంగా లభించే వంట్లలో తాటి ముంజలు కూడా ఒకటి. ప్రస్తుతం వీటి ధర డజను వంద రూపాయలతో విక్రయిస్తున్నా రు. వేసవిలో తాటి ముంజలు ఆరోగ్య ప్రదాయినిగా ప్రజలు భావిస్తారు. వీటికి శరీరంలో ఉష్ణం తగ్గించే పోషక విలువలు ఉన్నట్లు వైద్యులు చెబుతు న్నారు. ముఖ్యంగా మనిషికి చల్లదనంలో సేదతీర్చుకుంటు ఇవి ఎక్కువ ఉపయోగపడతాయి. ఇవి ఎక్కువగా వాగులు, వంకలు, నదీతీర ప్రాంతాల్లో కనిపిస్తాయి. తాటి ముంజలతో పాటు చెట్టు కూడా ఎంతో ఉపయోగ పడతాయి. ఒకప్పుడు గృహ నిర్మాణాల విషయంలో వీటిని దంతెలుగా తయారు చేసుకునేవారు. సుమారు వందేళ్ల పాటు తాటి దంతెలు స్థిరంగా ఉంటాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇకపోతే పూరిగుడిసెలకు కూడా తాటాకులను వినియోగిస్తారు. తాటి ఆకులతో ఒకరమైన వస్తువులు కూడా తయారు చేస్తారు. ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో వాటి వినియోగం చాలా వరకు తగ్గిపోయింది. కాలగమనంలో ఇప్పుడు ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి మార్కెట్‌లో లభించే యాంత్రికరమైన వాటిని ఉపయోగించుకుంటూ అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా తాటి దంతెల స్థానంలో సిమెంటుతో తయారు చేసిన వాటినే ఎక్కువగా వినియోగిస్తున్నారు. కానీ వీటి సంతతి చాలా వరకు తగ్గిపోతోంది. ఏది ఏమైనా ప్రస్తుత మార్కెట్‌లో డజను తాటి ముంజలు వంద రూపాయలతో విక్రయం సాగుతోంది. ఇప్పుడిప్పుడే సీజన్ ప్రారంభంకావడం వల్ల వీటి ధర కాస్త ఎక్కువగానే ఉందని, త్వరలో వీటి ధర మరింత తగ్గే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు. రవాణా చార్జీలు, నిత్యావసరాల ధరలు కూడా బాగా పెరిగిపోవడంతో తాము కూడా వీటి ధరను పెంచాల్సి వస్తుందని వ్యాపారులు చెబుతున్నారు. మానవాళికి ఎంతో ఉపయోగపడే తాటిచెట్లను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

శునకాలతో బెంబేలు

చోదకుల వెంట పడుతున్న కుక్కలు- రహదారులపై పశువులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలో శునకాల బెడద ఎక్కువైందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాటి సంతతిని నియంత్రించకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ సంచరిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. పట్టణంలోని 20 మున్సిపల్ కౌన్సిల్ వార్డుల పరిధిలో ఎటు చూసినా అధిక సంఖ్యలో వీధికుక్కలు సంచరిస్తున్నాయి. ద్విచక్రవాహనాలపై వెళ్లే వారిని వెంబడిస్తూ వారిని ప్రమాదాల బారిన పడేలా చేస్తున్నాయి. పురపాలిక యంత్రాంగం అప్పుడప్పుడు కుక్కలను పట్టుకొని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు చెబుతున్నారే తప్ప స్థానికంగా ఉండే వీటిసంతతిని నియంత్రించే చర్యలకు ఉపక్రమించడం లేదన్న విమర్శ ఉంది. వేసవికాలం వచ్చేయడంతో వీటికి ఆహారం, నీరు దొరకడం కరువైంది. దీంతో శునకాలలో అసహనం పెరిగి ప్రజలపై దాడులకు తెగబడుతున్నాయి. ముఖ్యంగా వీధులలో ఆటలాడుకునే చిన్నారులపై వీటి ప్రభావం అధికంగా ఉంది.అలాగే వృద్ధులపై దాడులకు ప్రయత్నిస్తున్నాయి. పట్టణ శివారు ప్రాంతాల్లోని ఎర్రబల్లె, వడ్డెరకాలనీ, సుందరయ్యనగర్, ప్రకాశ్‌నగర్, రాజీవనం, క్రాంతినగర్ వంటి ప్రాంతాల్లో వీటి సంచారం అధికంగా కనిపిస్తోంది. వీటితో పాటు పందుల సైతం విక్కలు మింది సంచరిస్తున్నాయి. కుక్కలు, పందుల మధ్య జాతివైరంతో కొట్లాడుకుంటున్న సందర్భాలలో అవి రోడ్డుకు అడ్డంగా వచ్చి పాదచారులు, ద్విచక్రవాహనదారులను బెంబేలెత్తిస్తున్నాయి. పట్టణంలో కుక్కకాటు గురై వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించే వారి సంఖ్య కూడా అధికంగానే ఉన్నట్లు తెలుస్తోంది. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలైన పోట్లదుర్తి, చిలంకూరు గ్రామాల్లో నిరుపేదలు నివసించే ప్రాంతాల్లో పందులు, కుక్కల సంచారం అధికంగా ఉన్నట్లు ప్రజలు గుర్తుచేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలో పశుపోషకులు తమ ఆవులను రోడ్లపై వదిలేయడంతో వీటి కారణంగా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇవి ద్విచక్రవాహనాలకు అడ్డంగా వస్తూ వారిని ప్రమాదాలకు గురిచేస్తున్నాయి. అంతేకాకుండా నిలిచి ఉన్న వాహనాల పైకు బ్యాగులను పోతెలో కోరొస్తూ అందులో ఉండిన వస్తువులను కిందకు లాగి పడేయడం మనం ప్రత్యక్షంగా చూడవచ్చు. వాటికి అసహనం కలిగినప్పుడు సదరు వాహనాలను కిందకు తోసేయడం కనిపిస్తుంది. ఇంత జరుగుతున్నా పురపాలక యంత్రాంగం కుక్కలు, పందులు, ఆవులను నియంత్రించే చర్యలకు ఉపక్రమించకపోవడం పట్ల పురప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వస్తువుల ముఖ్యంగా మూగజీవి వనాలు చేస్తున్న పురపాలిక యంత్రాంగం పట్టణ ప్రజలకు అవరోధంగా మారిన వీటిని ఎందుకు నియంత్రించలేకపోతున్నారో బోధపడడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటి నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ సమాయత్తం

విశాలాంధ్ర-పీలేరు: పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పీలేరు పోలీస్ శాఖ సమాయత్తం అయింది. ఈ నేపథ్యంలో పీలేరు అర్బన్ సీఐ.మోహన్ రెడ్డి,పీలేరు అర్బన్ ఎస్ ఐ.నర్సింహుడు, తహశీల్దార్ రవి లు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ లను పరిశీలించారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 200 మీటర్ల పరిధి వరకు పోలీస్ యాక్ట్ సెక్షన్ 30, సెక్షన్ 144 సి.ఆర్.పి.సి. అమలు ఉంటుంది అన్నారు. వాటర్ బాటిల్, ద్రవ పదార్థాలు, ఇంక్ పెన్, సెల్ ఫోన్, స్మార్ట్ వాచ్, ఐ పాడ్, ఇయర్ బడ్స్ వంటి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి నిరాకరణ. పోలింగ్ కేంద్రాల వద్ద మొబైల్ డిపాజిట్ కౌంటర్లు లేవు, ఓటర్లు సహకరించాలని కోరారు. ఓటర్లు తమతోపాటు ఓటర్ స్లిప్ మరియు ప్రభుత్వం ఇచ్చిన ఏదేని ఒక ఐడెంటిటీ గుర్తింపు కార్డును మాత్రమే తీసుకొని పోలింగ్ కేంద్రానికి రావాలన్నారు.గొడవలకు వెళ్లకండి, అందరూ ఉద్యోగస్తులే, కేసులలో ఇరుక్కోవద్దు అని హితవు పలికారు. పీలేరులో పట్టభద్రులు 3,149,ఉపాధ్యాయ469 ఓటర్లు కలరని తెలిపారు.సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు వరకు పోలీస్ వారికి కేటాయించిన పోలింగ్ బూత్ లు పూర్తిగా మన అధీనంలోనే ఉండాలని పోలింగ్ బూత్ వద్ద విధుల నిర్వహించే సిబ్బందికి బాధ్యతలను వివరించారు. ఎన్నికల నిభంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎన్నికల నిభందనలు ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాసన మండలి ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత పోలింగ్ జరిగేలా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసామని రాజకీయ పక్షాల నాయకులు, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు.ఎన్నికల సందర్భంగా ఎవరైనా రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం వంటివి చేయరాదని. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా సోషల్ మీడియా నందు పోస్ట్ లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ జరిగే రోజున ఉదయం 6:30 గంటలకల్లా పోలింగ్ బూత్ సిబ్బంది పోలింగ్ బూత్ వద్ద ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవకముందే పోలింగ్ బూత్ చుట్టూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి ఏమైనా అనుమానాస్పదంగా ఉంటే కంట్రోల్ రూమ్ కి సమాచారం అందించాలన్నారు.పట్టభద్ర %% ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ పద్ధతి ద్వారా జరుగుతుంది కావున ఎన్నికల ప్రక్రియ కాస్త ఆలస్యంగా నడుస్తుంది. ఈ సమయంలో క్యూ లైన్ లో వేచి ఉన్న ఓటర్లు కాస్త అసహనానికి గురయ్యే అవకాశం ఉంటుంది, అయినను పోలీస్ సిబ్బంది వారితో హుందాగా, మర్యాద పూర్వకంగా ప్రవర్తిస్తూ, సంయమనం పాటిస్తూ వ్యవహరించాలన్నారు. ఓటర్లను పూర్తిగా తనిఖీ చేసి ఓటర్ స్లిప్ మరియు ప్రభుత్వం ఇచ్చిన ఏదైనా ఒక ఐడెంటిటీ గుర్తింపు కార్డును మాత్రమే ఓటర్ తో పాటు పోలింగ్ బూత్ లోపలికి అనుమతించాలన్నారు.రాజకీయ పార్టీల ఏజెంట్స్ ను ఎన్నికల సంఘం వారు ఇచ్చిన గుర్తింపు కార్డులను ధరించి ఉంటేనే పీఓ ఆదేశాల మేరకు పోలింగ్ బూత్ లోపలికి అనుమతించాలి. ఎన్నికల ప్రక్రియ జరుగుతున్నప్పుడు పోటీ చేయుచున్న అభ్యర్థిని, ఎన్నికల సంఘం వారు నియమించిన వివిధ అధికార సిబ్బందిని, ఎన్నికల అబ్జర్వర్ లను మాత్రమే పీఓ తెలియజేస్తూ పోలింగ్ బూత్ లోనికి అనుమతించాలి, వారితో పాటు మరెవ్వరిని కూడా అనుమతించరాదు అన్ని పోలింగ్ బూత్ యందు విధులు నిర్వర్తించే వారికి దిశా నిర్దేశం చేశారు.

సచివాలయ కన్వీనర్లే వైసీపీని కనుమరుగు చేసేనా?

అసంతృప్తిలో పాత కన్వీనర్లు- నిస్సహాయ స్థితిలో నాయకులు

విశాలాంధ్ర - చెన్నూరు : రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయ కన్వీనర్లు ఆ పార్టీని కనుమరుగు చేస్తారంటూ వస్తున్న వదంతులు ఆ పార్టీ నేతల్లో ఆందోళన కలిగిస్తోంది. నూతనంగా నియమించిన సచివాలయ కన్వీనర్లతోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి లాభమా! నష్టమా! అన్న ప్రచారం జోరుగా సాగుతోంది. గత నాలుగేళ్ల పాలనలో పార్టీ అధిష్టానం నాయకులను కార్యకర్తలను విస్మరించిందని వస్తున్న సమీకృత్యం తరుణంలో పార్టీ పునరేవేడంటూ అధిష్టానం ఆదేశాల జారీ చేస్తుండడంతో క్రింది స్థాయి నాయకులు గ్గిర్రు మంటున్నారు. అంతేగాక గత పదేళ్లుగా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషిచేసి నేడు పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన మండల కన్వీనర్లకు, సీనియర్ నాయకులకు ప్రాధాన్యత తగ్గించేందుకే నూతన కన్వీనర్లను తెరపైకి తేవడం జరిగిందని భావిస్తున్నారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన నేడు పార్టీ అధికారంలోకి వచ్చాక అటు పార్టీలో ఇటు ప్రభుత్వంలో ఎలాంటి గుర్తింపు లేకపోవడంతో క్రింది స్థాయి నుంచి తీవ్ర అసంతృప్తి జ్వాలలో ఎగిసిపడుతున్నట్లు తెలుస్తుంది. కష్టాల్లో ఉన్న కార్యకర్తలను నాయకులను ఆదుకోవాల్సింది పోయి వారిని పక్కన పెట్టడం ఏ మాత్రం సమంజసం కాదని చర్చించుకుంటున్నారు. నూతన కన్వీనర్లకు ఇష్టపూర్వకంగా ఎవరు ఎంపిక కాలేదని బలవంతంగా వారిని ఎంపిక చేశారని అసంతృప్తిలో ఉన్న వీరు పార్టీ విజయానికి ఎలా కృషి చేస్తారని పార్టీలో ఒకింత విశ్వసమవుతోంది. నూతన కన్వీనర్లు వారిని ప్రజలకు వివరించేందుకు కనుమరుగువతోందని అవినీతి అధికార ప్రభుత్వం అభివృద్ధి కనిపించకపోవడంతో ప్రజల్లోకి ఎలా వెళ్లాలి అన్న సందేహం నాయకులలో కార్యకర్తల్లో కనబడుతోంది. సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లాలంటూ పార్టీ అధిష్టానం చెబుతున్నప్పటికీ ప్రజల్లో మాత్రం పైసా ఇస్తూ పది రూపాయలు లాగుతున్నారు అన్న వ్యతిరేకత ఎక్కువగా కనబడుతోంది. ఏది ఏమైనప్పటికీ సేనలు కట్టుతున్న కార్యకర్తలకు కన్వీనర్ల బాధ్యతలు అప్పగించడం పార్టీకి ఒకింత నష్టదాయకమే కనబడుతుందని వినిపిస్తోంది.

అందుబాటులోకి రాజా రాణి మహల్

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప ప్రజలకు అందుబాటులోకి రాజా రాణి మహల్ నిర్మించడం చాలా శుభపరిణామం అని ఉపముఖ్య మంత్రి అంజాద్ బాషా కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి నగర్ మేయర్ సురేష్ బాబులు అన్నారు. ఆదివారం ఆయన సందర్భంగా సీకే దిన్నెలో మూల వంక బ్రిడ్జి వద్ద రాజా రాణి మహల్ ప్రొప్రైటర్ ఎన్నారై సయ్యద్ అమానుల్లా బ్రదర్స్ నూతనంగా నిర్మించిన రాజా రాణి మహల్ ను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కడప నగర ప్రజలకు పెళ్లిళ్లకు ఇతర ఫంక్షన్లకు సువిశాలమైన గదులతో నగరంలో నిర్మించడం చాలా ఆనందదాయకం అన్నారు. అనంతరం రాజా రాణి మహల్ అధినేత ఎన్నారై సయ్యద్ అమానుల్లా బ్రదర్స్ మాట్లాడుతూ మా ఫంక్షన్ హాల్ లో సెంట్రల్ ఏసీ స్త్రీలు, పురుషులకు విడివిడిగా గదులు కలవు. అలాగే ముఖ్య అతిథులకు డైనింగ్ హాల్ స్త్రీలకు ప్రత్యేక డైనింగ్ హాల్ కలదు అన్నారు. పార్కింగ్ సౌకర్యంతో సరికొత్త హంగులతో అన్ని వసతులతో ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని కడప జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై సయ్యద్ ఉస్మాన్ భాష ఏపీఎస్ఆర్టీసీ డైరెక్టర్ బి.హెచ్ ఇలియాస్ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, ఆంధ్రప్రదేశ్ కల్చర్ నియంత్రణ మండలి సభ్యులు పాషా సురేష్, వైసిపి సీనియర్ నాయకులు మాసీమ బాబు, ఉమేర్ జువెలర్స్ అల్లా బకాష్, డాక్టర్ సోహెల్, వైసిపి నాయకులు జెజె రెడ్డి, నారపరెడ్డి సుబ్బారెడ్డి, కాల్ టెక్స్ అఫీ జుల్లా, రామకృష్ణారెడ్డి, జమాల్ వల్లి, కార్పొరేటర్లు షఫీ, బాలస్వామి రెడ్డి, షంషీర్, తోటకృష్ణ, ఎన్ఆర్ఐ గ్రూప్ మిత్రబృందం, మిత్రులు శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

బాలికలకు ఆత్మ రక్షణకు కరాటే శిక్షణ ఇవ్వాలి

విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లె లోని మదనపల్లె కరాటే క్లబ్ లో గ్రాండ్ మాస్టర్ ఇస్మాయిల్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ పాఠశాలలోని 6 నుండి 10 వ తరగతి బాలికలకు ఆత్మరక్షణలో భాగంగా 15 రోజులు ఆత్మ రక్షణ విద్య శిక్షణ ఇప్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తెలియజేసిన్నారు. కానీ గతంలో 3 నెలలు శిక్షణను అందించడం జరిగిందని 15రోజులలో విద్యార్థులు ఏమి నేర్చుకోగలరని సందేహాన్ని వ్యక్తపరిచారు. మదనపల్లె యూత్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్. సురేష్ మాట్లాడుతూ 15రోజులు కరాటే తర్ఫీదు ఇవ్వడానికి ఎటువంటి అనుభవం లేని సంస్థలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ,గుర్తింపు పొందిన కరాటే సంస్థల ద్వారా వున్న నిపుణ్యు మాస్టర్లకు ఈ అవకాశాన్ని కల్పించాలని,ప్రభుత్వం మరొకసారి పునరాలోచించి గతంలో మాదిరిగా సర్వ శిక్ష అభియాన్ ద్వారా 14,000/- కరాటే మాస్టర్ లకు ప్రభుత్వం నేరుగా అందించేదని ప్రభుత్వాన్ని కోరారు. యోధా మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ సతీష్ మాట్లాడుతూ ఇది వరకేమేము కరాటే విద్యను విద్యార్థులకు ఉచితంగా కరోనా సమయంలో అందించామని, ఎంతో మంది కరాటే మాస్టర్లు ఉపాధి లేక రోడ్డున పడ్డారని కరాటే మాస్టర్లకు ప్రభుత్వం నేరుగా కరాటే మార్గం గుర్తించి ఈ మూడు నెలల ఇ బాలికలకు ఆత్మ రక్షణ విద్యను కరాటే మాస్టర్లకు నేరుగా అందించాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ కరాటే మాస్టర్లు %%ఆర్.రమణ, %%శ్రీనివాసులు, ఖాదర్ బాషా, మురళీ, నరసింహులు, శ్రీనివాసులు, మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

బస్సునుంచి పడి బాలుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లె: ఆర్టీసీ బస్సులో ఎమర్జెన్సీ డోరు ఓపెన్ కావడంతో కిందపడి ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం రాత్రి రామసముద్రం మండలంలో జరిగిన ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మదనపల్లి మండలంలోని పసమాకులపల్లికి చెందిన సుబ్రమణ్యం సొంత పనిమీద మండలంలోని మాలేపాడు పంచాయతీ ఆవులపల్లిలో ఉన్న బంధువుల ఇంటికి తన కుమారుని వెంటతీసుకుని శనివారం ఉదయం ఆవులపల్లికి వెళ్లాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి అదే రోజు రాత్రి తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు. మార్గమధ్యంలోని రామసముద్రం మండలం చెంబకూరులో ఆర్టీసీ బస్సు ఎక్కి మదనపల్లికి వస్తుండగా అక్కడి చెంబకూరు మలుపులో ఆర్టీసీ బస్సులోని ఎమర్జెన్సీ డోర్ సడన్ గా ఓపెన్ కావడంతో డోర్ పక్కనే కూర్చుని ఉన్న చరణ్ 12 కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే బైక్లో వెనుకను వస్తున్న ఓ ఆర్మీ ఉద్యోగి బాలుడ్ని చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించిన కోలుకోకపోవడంతో వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై రామసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవిచంద్ర తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లె : బి.కొత్తకోట మండలంలోని కనికలతోపు వద్ద శనివారం రాత్రి బైకు అదుపు తప్పి పడి ఇద్దరు తీవ్రంగా గాయపడి మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో చేరారు. ఘటనకు సంబంధించి బి కొత్తకోట పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. తంబళ్లపల్లె మండలంలోని ఆర్ ఎన్ తాండాకు చెందిన నాగార్జున నాయక్ ఇటీవల కొత్తగా పెళ్లి చేసుకున్నాడు. నాగార్జున భార్య రమను చూడడానికి మదనపల్లి రెడ్డిస్ కాలనీలో ఉండే వారి దగ్గర బంధువు అమ్ములు శనివారం ఆర్ ఎన్ తండాకు వెళ్లి రమా, నాగార్జున నాయక్ లను పలకరించి రాత్రి రమా భర్త నాగార్జున బైక్ లో తిరిగి మదనపల్లి కు బయలు దేరింది. బైక్లో శనివారం రాత్రి మలకలపెరువుకు బి. కొత్తకోట మీదుగా మదనపల్లి కి వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కనికలతోపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇవ్వబోయి అదుపుతప్పి పడి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని గాయపడిన వారిని స్థానికుల సాయంతో 108 సిబ్బంది బాధితులను మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. అయినప్పటికీ ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండని డాక్టర్లు తిరుపతికి వెళ్లాలని సూచించారు. ఘటనపై బికొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : జిల్లాలో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత పోలింగ్ జరిగేలా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. 13వ సోమవారం జరగనున్న గ్రాడ్యు యేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో తీసుకున్న భద్రతా ఏర్పాట్ల గురించి జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని 36 మండలాలలో ఎన్నికలు జరుగుతున్నా యన్నారు. 93 గ్రాడ్యుయేట్ ఎలక్షన్స్ పోలింగ్ కేంద్రాలు, 38 టీచర్స్ ఎం.ఎల్.సి ఎలక్షన్ పోలింగ్ కేంద్రాలు మొత్తం 131 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావర ణంలో నిర్వహించడానికి పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేశామ న్నారు. ముగ్గురు అడిషినల్ ఎస్పీలు, 8 మంది డిఎస్పీ లు, 27 మంది ఇన్‌స్పెక్టర్ లు, 73 మంది ఎస్.ఐ లు, 1200 మందికి పైగా పోలీస్ సిబ్బంది బందోబస్తు కు ఏర్పాటు చేశామని ఎస్.పి తెలిపారు. అలాగే, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 21 స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ 21, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 36, పికెట్లు 22, వీడియో సర్వేలెన్స్ 36, బ్యాలట్ ఎస్కార్ట్ కు 21 మొబైల్ పార్టీలు, ఒక ప్లటూన్ ఏ.పీ.ఎస్.పీ బలగాలను వినియోగిస్తున్నామన్నారు. ప్రతి మండలంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ లను నియమించామన్నారు. జిల్లాలో 16 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు.

ఘనంగా మాతృపూజోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక శ్రీకర్ పంక్షన్‌హాలులో ఆదివారం విద్యాధరి ఇంగ్లీషు మీడియం పాఠశాల అధ్యాప కులు, ఉపాధ్యాయుల సహకారంతో మాతృపూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమనిర్వహణ కర్తగా, పూజ్యశ్రీ స్వామిని శ్రేయానంద మాతాజీ ఆధ్వర్యంలో పిల్లలు వారి మాతృమూర్తులకు శిరస్సు వంచి పాదాభివందనం చేశారు. అలాగే తల్లి పాదాలకు పసుపు,కుంకుమ,గంధంతో పూజించి ,పాదాలను మంత్రించిన జలంతో కడిగి ఆ నీటిని పిల్లలు తమ తలపై చల్లుకుని తల్లి ఆశీర్వాదములు పొందారు,ఈ కార్యక్రమంలో పిల్లలు, వారి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ అధ్యాపకుల బృందం, బంధుమిత్రులు పాల్గొన్నారు.

రోగులకు బ్రెడ్లు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఆదివారం రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు.వైసీపీ ఆవిర్భావం పురస్కరించుకుని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. వైసీపీ మున్ముందు మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, వైసీపీ నాయకులు హాలు గంగాధర్‌రెడ్డి, కోడి రమణ, సూర్యనారాయణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె నూతనంగా చేపట్టిన అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి ఆలయ నిర్వాహకులు మాట్లాడు తూ భక్తుల సహకారంతో స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ పూర్త యిందన్నారు. నేటి నుంచి 41రోజుల పాటు అయ్యప్పస్వామికి అభిషేకాలు జరుగుతాయన్నారు. భక్తులు ఈ ప్రత్యేక అభిషేకాలలో పాల్గొని స్వామి కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు.మరిన్ని వివరాలకు 9440883191.. 9490122251 అలాగే 8331925630 అను సెల్ నంబర్లను సంప్రదించాల్సిందిగా వారు విజ్ఞప్తిచేశారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆదివారం ఏర్పాటుచేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వారాంతపు కార్యక్రమంలో భాగంగా పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పులివెందులకు చెందిన రాజా కళా నిలయం డ్యాన్స్ మాస్టర్ రాజా ఆధ్వర్యంలో చిన్నారులు జానపద ,వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అదివో అల్లదివో శ్రీహరివాసము అంటూ సాగే ఈ పాటతో మొదలై బొట్ల బొట్ల చీర కట్టి బొమ్మో,ఆరడుగు లుంటాడా, ఏడడుగులేస్తాడా ఏమడిగినా ఇచ్చే వాడ, ఆకాశంలో ఆశల హరివిల్లు ఆనందాలే పూచిన పొదరిళ్ళు, నీ నవ్వే హాయిగా వుందే, రాజశేఖరా ఆగలేనురా, తదితర పాటల కు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కొండాపురం: జమ్మలమడుగు శాసన సభ్యులు డా.సుధీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పొట్టి పాడు గ్రామానికి చెందిన డా.నవజ్యోత్ రెడ్డి ఆధ్వర్యం లో శాసనసభ్యుల నివాసం నందు అభిమానుల నడుమ కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసి అనంతరం ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం స్థానిక పార్టీ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు, వైకాపా 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొట్టిపాడు రాజారెడ్డి, పి.అనంతపురం పెద్దిరెడ్డి, తిమ్మాపురం శేఖర్, చౌటిపల్లె లింగేశ్వర రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఓబన్నపేట ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఐ, టీడీపీ, సీపీఎం పరస్పర ఒప్పందం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రత్యర్థులను ఓడించేందుకు టిడిపితో కలిసి పోటీ చేయాలని రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు కలిసి పని చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. ఆదివారం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రుల స్థానంలో పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి రెండవ ప్రాధాన్యత ఓటును తెలుగుదేశం తరపున పోటీ చేస్తున్న రామ్ గోపాల్ రెడ్డికి వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వైసీపీకి బిజెపికి ఓటు అడిగే హక్కు కూడా లేదని ఆయన ధ్వజమెత్తారు రాష్ట్రంలో ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించలేదని రాష్ట్రానికి అపరభద్ర ద్వారా రాష్ట్రం కరువు కాటకాలతో అల్లాడుతుందని దీనిపై బిజెపి కానీ వైసీపీ కానీ మాట్లాడటం లేదని అన్నారు. యోగివేమన రాయలసీమ తదితర యూనివర్సిటీలకు ఏ ఒక్క యూనివర్సిటీకి కూడా నిధులు కేటాయించలేదన్నారు. ఇటువంటివారు ఓట్లు అడగడం దారుణం అన్నారు. గతంలో ఎమ్మెల్సీలుగా ఉన్నవారు కత్తి నరసింహారెడ్డి ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అటు పరిశ్రమలు రాక నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇటువంటి తరుణంలో ఒక మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి నాయకులు విచ్చలవిడిగా ఓటుకు 5000 ,నుండి 1000 చొప్పున టీచర్లకు గ్రాడ్యుయేట్స్ కు పంచుతున్నారని తెలిపారు. టిడిపి తరఫున పోటీ చేస్తున్న రామ్ గోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి రెండవ ఓటును పోతుల నాగరాజుకు వేస్తున్నట్లు తెలిపారు. రామ్ గోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఎటువంటి మచ్చ లేని మనిషిని సుదీర్ఘకాలం టిడిపిలో ఉంటూ పార్టీకి సేవ చేశారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారని తెలిపారు. అధికారంలోకి వస్తూనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రవిశంకర్ రెడ్డి, సీపీఐ నాయకులు కేసి.బాదుల్లా, పి.చంద్రశేఖర్, జనతాగలేన్ రాష్ట్ర నాయకులు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బదిరులు కూడా అన్ని రంగాల్లో ముందుకెళ్లాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్/వేంపల్లె: బదిరులు కూడా అన్ని రంగాలల్లో మరింత ముందుకెళ్లాలని స్టేట్ ఉమెన్ ధరణికుమారి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ డెఫ్ ఉమెన్ ప్రపంచ మహిళా దినోత్సవం మానస ఇన్‌ల ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో ఫజులుల్లా సార్ జాయింట్ డైరెక్టర్ ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ హైదరా బాద్, సంఘమిత్ర సిరాజుద్దీన్ చిన్నపరెడ్డి లైన్స్ క్లబ్ గవర్నర్ , నిజాముద్దీన్ ఎస్టీపీ డైరెక్టర్, నెల్లూరు, రంగనాథ రెడ్డి ప్రెసిడెంట్ లైన్స్ క్లబ్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. స్టేట్ ఉమెన్ ధరణి కుమారి మాట్లాడు తూ బదిరులు ఎం దులోనూ తీసిపోరని అందరూ అన్ని రంగాలలో ముందుకెళ్తున్నారని ఎంతో ధైర్యంగా ఎదుర్కొంటున్నారని చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటు వంటి బదిర మహిళలందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొనడం ఎంతో హర్షనియ మని అన్నారు. ఈ కార్యక్రమానికి భోజన వసతి ఆడిటోరియంని డొనేట్ చేసినటు వంటి సిరాజుద్దీన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గారు మాట్లాడుతూ ఇంతమంది మహిళలను ఒక చోట చూడడం నిజంగా చాలా ఆనందంగా ఉందని వీరికి ఎటువంటి సహాయం చేయడానికి అయినా ముందుం టానని అన్నారు. లయన్స్ క్లబ్ గవర్నర్ గారి చేతుల మీదుగా మహిళలుకు ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ డేఫ్ విమెన్ ప్రెసిడెంట్ ధరణి కుమారి శ్రీలక్ష్మి వైస్ చైర్మన్ అరుణ, జనరల్ సెక్రెటరీ, యశోద వేంపల్లి, రంగనాథ్ రెడ్డి, రాజు , కిషోర్ ప్రెసిడెంట్, సిరాజ్ భాష ,బాలాజీ రెడ్డి ,శరత్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు: ఎంపీడీఓ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఒంటిమిట్టలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరి పేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైందని అందుకు అనుగుణంగా ఒంటిమిట్ట ఉన్నత పాఠశాల లో రెండు బూత్‌లను ఏర్పాటు చేశామని బూత్ నెంబర్ 86లో గ్రాడ్యుయేట్స్ 825 ఓట్లు, బూత్ నెంబర్ 38లో 23 ఓట్లు ఉన్నాయని ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణం లో వారి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీవో రెడ్డయ్య అన్నారు. తాగునీరు, మరుగుదొడ్ల వసతి కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో రెడ్డయ్య, వీఆర్ఓ ప్రభాకర్‌రెడ్డి, వీఆర్ఓ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థినీల సమ్మేళనం

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1986-87 సంవత్సరంలో పద వ తరగతి చదివిన పూర్వపు విద్యార్థినీయుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 35 సంవత్సరాల తర్వాత విద్యార్థినీ యుల కలయికతో వారి పూర్వ జ్ఞాపకాలు నెమరేసుకుంటూ అలనాటి విద్యా బోధనకు, ప్రస్తుత విద్యాబోధనకు చాలా తేడా ఉందని, పూర్వపు విద్యార్థినీలు కాసేపు ముచ్చటించుకున్నారు. సిద్దవటం దిగువపేటకు చెందిన లీలావతి కొంతమందిని స్నేహితులను గుర్తించి ఆదివారం నాడు సిద్దవటం కోటలో కాసేపు మరపురాని రోజులు గుర్తు చేసుకున్నారు. ఇంకా కొంతమంది మొబైల్ నెంబర్లు తమ వద్ద లేక అందరము కలుసుకోలేక పోయామని, ప్రభుత్వం చేపట్టిన నాడు-నేడు ద్వారా జెడ్పీ ఉన్నత పాఠశాల రూపు రేఖలు పూర్తిగా మారిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ నాగలక్ష్మి, కృష్ణవేణి, బి.వెంకటసుబ్బమ్మ, శ్యామల, రమాదేవి, రజిని తదితర పూర్వపు విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరం లోని వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవంచి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13 వ సంవ త్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా డిప్యూటీ సిఎం అంజాద్‌భాషా, కడప నగర మేయర్ వైఎస్సార్సీపీ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, కమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, సికె దిన్నె జడ్పిటిసి నరేన్ రెడ్డి దివంగత మహా నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని వైఎస్ఆర్సిపి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర, జిల్లా నగర నాయకులు నాయకురాలు మాజీ ఎమ్మెల్సీ సుబ్బారెడ్డి, యానాదయ్య, కరిము ల్లా, గౌస్ లాజం, నారపరెడ్డి సుబ్బారెడ్డి, హాఫిజుల్ల, టిపి వెంకటసుబ్బమ్మ, రత్న కుమారి, నారాయణ మ్మ, లక్ష్మి, తులసమ్మ, సుశీలమ్మ, చైతల్యా, విజయ కుమారి, రజియా బేగం, సంధ్య, సుబ్బమ్మ, సుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఆర్వి రమణ, ఎల్లారెడ్డి, ప్రసాద్, కిరణ్, రామ లక్ష్మణ రెడ్డి, సుబ్బరాయుడు, శ్రీరంజన రెడ్డి, త్యాగరాజు, షఫీ, రామ చంద్రయ్య, సురేష్, ఐస్‌క్రీం రవీంద్రా రెడ్డి, నాగేంద్ర రెడ్డి, రామ మోహన్ రెడ్డి, సాయి దత్త, శ్రీకాంత్ రెడ్డి, బంగారు నాగయ్య, తోట కృష్ణ, షఫీ, అహ్మద్, శాంసన్, శివానాయక్, మునిశేఖర్ రెడ్డి, అర్జున్, మనోజ్ కుమార్, యాసిన్, బాదుల్ల, ఈశ్వరయ్య, లక్ష్మి నారాయణ, రమణ, పాల్గొన్నారు.

రూ.300 కోసం దారుణ హత్య

విశాలాంధ్ర-సిద్దవటం : చెట్లు కొట్టిన విషయంలో మూడు వందల కోసం జరిగిన దారుణ హత్య ఆదివారం ఉప్పరపల్లిలో కలకలం సృష్టించింది. హత్య సంఘటనకు సంబంధించి ఎస్సై తులసి నాగ ప్రసాద్ వెల్లడించిన సమాచారం మేరకు వివరాలిలా వున్నాయి. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన భీమిశెట్టి లక్ష్మీ నరసింహ చెట్లు కొట్టేందుకు మాధవరం-1 గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన పత్తూరు శ్రీనివాసులుతో 600 రూపాయలు కూలి ఇచ్చేటట్లు ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. 600 రూపాయలు కూలి డబ్బులు చెల్లించినప్పటికి మరో 300 రూపాయలు ఇవ్వాలని లక్ష్మీ నరసింహులుతో శ్రీనివాసులు వాగ్వివాదానికి దిగారన్నారు. మాటా మాటా పెరిగి భీమిశెట్టి నరసింహులు (28) ను పత్తూరు శ్రీనివాసులు అతని కుమారులైన మునీంద్ర, నాగేంద్రలు రాడ్డుతో తీవ్రంగా దాడి చేశారన్నారు. తీవ్రంగా గాయపడ్డ నరసింహులు చికిత్స నిమిత్తం రిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మృత దేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

భక్తి శ్రద్ధలతో నడి వీధి గంగమ్మ జాతర

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భక్తుల పట్ల కొంగుబం గారంగా నిలుస్తూ కోరు కున్న కోర్కెలు తీర్చే తల్లిగా పేరొందిన నడివీధి గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నామని నగర ప్రముఖులు వేణుగోపాల్ తెలిపారు. కడప నగరం ఎర్రముక్కపల్లె తిప్పారెడ్డిపల్లెలో వెలిసిన నడివీధి గంగమ్మ జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారి మూలమూర్తికి పంచామృ తాభిషేకం, అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీప వీధులకు చెందిన భక్తులు కుటుంబ సమేతంగా మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చి అమ్మవారికి చల్ల సమర్పించారు. అనంతరం పూజలో ఉంచిన చల్లను భక్తులకు ప్రసాదంగా అందజేశారు. పూజల్లో పాల్గొన్న సిపిఐ నాయకులు గుంటి వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గత 60 సంవత్సరాలుగా గంగమ్మతల్లి జాతరను కులమతాలకు అతీతంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారన్నా రు. నగరంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన, కోర్కెలు తీర్చే తల్లిగా నడివీధి గంగమ్మకు పేరుందన్నారు. రానున్న కాలంలో గంగమ్మ తల్లి ఆలయాన్ని అభివృద్ధి పరిచేందుకు ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరిపై అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని, ఇందుకు కృషి చేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందిస్తున్నా మని ఆయన వివరించారు.

కాసులు కురిపిస్తున్న నువ్వులు

విశాలాంధ్ర-తొండూరు: ఈ ఏడాది సాగు చేసిన నువ్వుల పంట రైతు ఇంట కాసులు కురిపిస్తోంది ధర కూడా ఆశాజనకంగా ఉంది. ప్రస్తుత ధర క్వింటా రూ.16వేల నుంచి రూ.18వేల వరకు విక్రయాలు సాగుతున్నట్లు రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. నూనెగింజల ఉత్పత్తిలో నువ్వుల పంట కూడా ఒకటి. ఏటా వేసవిలో నువ్వుల పంట సాగు చేయడం ఈ ప్రాంత రైతులకు అలవాటు. ఈ ప్రాంత నేలలు కూడా నూగుసాగుకు అనుకూలిస్తాయి. ప్రతి రైతు ఎంతో కొంత విస్తీర్ణంలో నూగు పంట వేశారు. సాగునీటి సమస్య కారణంగా కొద్ది మంది రైతులు మాత్రమే నువ్వుల పంట వేసేవారు. ప్రస్తుతం కృష్ణాజలాలు అందుబాటులో ఉన్న కారణంగా చాలా మంది రైతులు నూగుసాగుపై మక్కువ చూపుతున్నారు. గతంలో కంటే ప్రస్తుతం సాగు విస్తీర్ణం కూడా పెరిగినట్లు తెలుస్తోంది. సాగు మార్పిడి చేసినట్లు తెలుస్తోంది. గతంలో మే మొదటి లేదా చివరి నాటికి నువ్వుల దిగుబడి ఇళ్ల చేరుతుంది. కానీ ప్రస్తుతం మార్చి ఆఖరునాగికి దిగుబడి ఇళ్ల చేరనుంది. ఇప్పటికే కొంత మంది నువ్వుల దిగుబడి సాధించారు. నూగు పంట కూడా పూర్తిస్థాయిలో దిగుబడి ఇళ్లు చేరాలంటే కనీసం మూడు నెలల వ్యవధి పడుతుందని రైతులు చెబుతున్నారు. పూర్తిగా నీటి వసతిపై ఆధారపడి నూగు పంట సాగించాల్సి ఉంది. 5నుంచి8 వరకు నీటి తడులను అందించాల్సి ఉందని రైతులు వెల్లడించారు. సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సి ఉందదని రైతులు తెలిపారు. మేలో కురిసే అకాల వర్షాలకు నువ్వుల పంట నిలదొక్కుకోవాల్సి ఉంటుందని రైతులు పేర్కొన్నారు. కానీ ఈ దఫా ముందస్తుగా పంట వేయడం వల్ల ప్రకృతి వైపరీత్యాల నుంచి కొంత వరకు తప్పించుకునే అవకాశం ఉందని రైతులు వెల్లడించారు. చాలా వరకు పంటలు చీడలతో సతమతమయ్యే రైతులకు నువ్వుల పంట కాస్త ఊరటనిచ్చినట్లు చెప్పవచ్చు. కానీ నువ్వులను నిల్వ చేసుకునే అవకాశం కూడా ఉంది. గతంలో నువ్వులను నిల్వ చేసుకున్న రైతులు గిట్టుబాటు ధర ఉన్నప్పుడు మాత్రమే విక్రయించుకుని సొమ్ము చేసుకునే వారు. కానీ ఇప్పుడాపరిస్థితిలేదు. యాంత్రిక జీవనం సాగిస్తున్న ప్రతి రైతు పంట పొలాలపైనే దిగుబడి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. మొత్తంమీద ఈ దఫా సాగు చేసిన నువ్వులు కాసులు కురిపిస్తున్నాయని చెప్పడంలో సందేహంలేదు.

సరికొత్త రుచులతో కడప బకెట్ బిరియాని

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజలకు రుచికరమైన ఆహార పదార్థాల ను అందించి వారి మన్ననలు పొందాలన్న ఉద్దేశ్యంతో కడపలో కడప బకెట్ బిర్యానీ రెస్టారెంట్ ను గౌస్ కమ్యూనికేషన్ అధినేతలు గౌస్ బాషా, చాంద్బాషా, కమల్ భాషల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నా మని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ బాష తెలిపారు. ఆదివారం నగరంలోని జిల్లా కోర్టు ఎదురుగా ఏర్పాటు చేసిన కడప బకెట్ బిర్యానీ రెస్టారెంట్‌ను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజద్‌బాష మాట్లాడుతూ కడప నగర వాసులకు సుపరిచితులైన గౌస్‌బాష, కమాల్ బాషలు ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్న ఉద్దేశ్యంతో అందరికీ అనుకూలమైన ప్రాంతంలో కడప బకెట్ బిర్యానీ హెూటల్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటికే హెూటల్ రంగంతో పాటు ఇతర వ్యాపార కార్యకలాపాల్లో అనుభవం కలిగిన చాన్బాష వారి కుటుంబ సభ్యులు ప్రజలకు అన్ని సౌకర్యాలు కలిగిన భవనంలో బిర్యానీ రెస్టారెంట్ ను ఏర్పాటు చేయాలని భావించడం అభినందనీయమన్నారు. నాణ్య మైన బిర్యానీని ఇతర ప్రాంతాలతో పోలిస్తే తక్కువ ధరకు అందేలా చర్యలు తీసుకున్న చాన్‌బాష వారి కుటుంబ సభ్యులను ప్రతి ఒక్కరూ తమవంతుగా ప్రోత్సహిం చాలని సూచించారు. ఇదే సమయంలో వారి వ్యాపారం దినదినా భివృద్ధి చెందాలని భగవంతు డిని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డితో పాటు పలువురు వైసీపీ నేతలు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

మెగా ఉచిత వైద్యశిబిరం విజయవంతం

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరం లో స్థానిక నాగ రాజు పేట లోని మెడి కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్యశిబిరం విజయవంత మైందని డాక్టర్ మహబూబ్ అలీ తెలిపారు. ఉదయం నుండి వచ్చిన దాదాపు 200 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు, కొలెస్ట్రాల్ పరీక్షలు, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ మహబూబ్ అలీ వచ్చిన వారందరికీ వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు అందచేసారు. ఈ సంద ర్భంగా డాక్టర్ మహబూబ్ అలీ మాట్లాడు తూ ప్రస్తుత పరిస్థితుల లో ప్రతి ఒక్కరు ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాలన్నారు. షుగర్ పేషెంట్స్ మంచి ఆహరంతో పాటు ప్రతి రోజు వ్యాయామాలు, మందులు తీసుకుంటూ ఉంటే షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు అని తెలిపారు. థైరాయిడ్ పేషెంట్స్ క్రమం తప్పకుండ మందులు తీసుకుంటూ పరీక్షలు చేయించుకుంటే థైరాయిడ్ వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చన్నా రు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మెడికల్ రెప్‌లు, మెడికేర్ హాస్పిటల్ సిబ్బంది నూర్, గౌతమి, అయేషా, యాస్మిన్, అంజనా పాల్గొన్నారు.

ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినో త్సవాన్ని ప్రొద్దుటూరులో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ జెండా ఎగురవేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజల కోసం పార్టీని స్థాపించి 12సంవత్స రాలు పూర్తి చేసుకొని 13వ సంవత్సరంలోకి అడుగిడబోతున్నదని తెలిపారు. ప్రజా పోరాటంలో, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం వైసీపీ చేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసి పరిపాలన సాగిస్తున్నదని అన్నారు. రాజకీయంగా, సామాజికంగా ప్రతి ఒక్కరికి ప్రధాన స్థాయిని కల్పిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలకు మేలు చేసే పార్టీలకు ప్రజలు ఎప్పటికి గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి, ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాజారాం రెడ్డి, పద్మశాలీయ కార్పొరేషన్ చైర్మెన్ జింకా విజయలక్ష్మి, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహా రెడ్డి, కాకర్ల నాగశేశారెడ్డి, సొరి శుభాష్‌రెడ్డి, కల్లూరు నాగేంద్రా రెడ్డి, వరికూటి ఓబుల్‌రెడ్డి, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాధవరెడ్డి, వెలవలి శేఖర్ రెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

కష్టాల్లో కాంట్రాక్టర్లు

- ఏడాదికాలంగా బిల్లుల కోసం ఎదురుచూపు
- ఆస్తులు అమ్మి అప్పులు కడుతున్న నేతలు

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు మున్సిపాలిటీలోని కాంట్రాక్టర్లకు కష్టాలు మరీ ఎక్కువయ్యాయి. పనులు చేసి ఏడాది కాలం గడుస్తున్న బిల్లుల చెల్లింపుల ఊసే లేదు. మా పరిస్థితి ఏంటి అనే కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తున్నారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల కింద 130 కోట్లతో పనులు దక్కించుకున్న శ్రీ విష్ణు శ్రీ రామ కన్‌స్ట్రక్షన్స్ అనే కంపెనీ పనులను చేపట్టింది. కాకపోతే ఈ కంపెనీ కింద సబ్ కాంట్రాక్టర్లు పనులు తీసుకొని పనులను చేపట్టడం జరిగింది. అయితే అప్పో సప్పో చేసి పనులు పూర్తి చేశారు. మొదటి దశలో దాదాపుగా 47 కోట్ల మేర పనులను చేపట్టి పూర్తి చేయడం జరిగింది. అప్పులు తెచ్చి పనులు సకాలంలో పూర్తి చేసినప్పటికీ ఏడాది కాలం గడుస్తున్నా బిల్లులు ఇవ్వకపోవడం ఏంటని కొంతమంది కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తున్నారు. పలుమార్లు డిసీ గోవిందరెడ్డికి కాంట్రాక్టర్లు వెళ్లి మొరపెట్టుకున్న ఫలితం కనిపించలేదు. అధికార పార్టీకి చెందిన ఓ నేత అప్పుల వారి నుండి వస్తున్న ఒత్తిడి తట్టుకోలేక ఆయనకున్న ఇల్లు అమ్మి అప్పులు కట్టినట్లు తెలుస్తోంది. ఇదే పనులు చేపట్టిన మరో నేత ఒత్తిడి తట్టుకోలేక హార్ట్ ప్రాబ్లం వచ్చి ఆసుపత్రిలో చేరినట్లు చెబుతున్నారు. మరి కొంతమంది ఒత్తిడిలోనై అనారోగ్యం పాలవు తున్నామని, మా కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిన్నాయని మా పరిస్థితి ఏంటని మరి కొంతమంది అంటున్నారు. ఏదేమైనప్పటికీ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లులు చెల్లించి వారిని ఆదుకోవాలని లేకపోతే వారికి ఆత్మహత్యలే శరణమని కొందరు కాంట్రాక్టర్లు అంటున్నారు. ఇది ఇలానే కొనసాగితే రాష్ట్రంలో పార్టీ మనుగడ కూడా కోల్పోతుందని, ఇదే కోవలోనే రాష్ట్రంలోని ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్టర్లను ఆదుకోవాలని, ఉన్నతాధికారులు స్పందించి బిల్లులు పడేవిధంగా అధికారులు పని చేయాలని కోరుకుంటున్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



పోలింగ్‌కు భారీ బందోబస్తు : ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత పోలింగ్ జరిగేలా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేడు జరగనున్న గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో తీసుకున్న భద్రతా ఏర్పాట్ల గురించి వివరిస్తూ జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో పోలింగ్ స్టేషన్లు - 81, పోలింగు లొకేషన్లు - 31, రూట్ మొబైళ్లు - 15, స్ట్రికింగ్ ఫోర్సు %--% 12, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 3 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 30 , వీజజ% బృందాలు- 30 , పికెట్స్ - 14 ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 01 అదనపు ఎస్పీ... డీఎస్పీలు-04, సి.ఐ లు-15 , ఎస్సైలు - 50 , ఏఎస్సైలు/ హెడ్ కానిస్టేబుళ్లు - 185, కానిస్టేబుళ్లు - 517, హెూంగార్డులు-151 మరియు 01 ప్లేటూన్ సిబ్బంది బందోబస్తులో వినియోగిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సందర్భముగా ఓటర్లు తమ యొక్క ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ కోరుకున్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలి
ఓటర్లకు తప్పకుండా గుర్తింపు కార్డు ఉండాలి : జేసీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈనెల 13న జరిగే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ తమిమ్ అన్సారీయ పిఓలు, ఏపీవో లకు సూచించారు.ఆదివారం రాయచోటి డివిజన్ కు సంబంధించి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ తమిమ్ అన్సారీయ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది కృషి చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ కు సంబంధించి మార్క్ డ్ పెన్, ఓటర్ల జాబితా, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, పిఓలు, ఏపీవోలు చెక్ లిస్టు ప్రకారం ఒకటికి రెండు సార్లు సరిచూసుకుని పోలింగ్ సామాగ్రి మొత్తం జాగ్రత్తగా తీసుకొని మీకు కేటాయించిన బస్సులలో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్లాలన్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు మూస్తుందన్నారు. సాయంత్రం 4 గంటలలోపు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించాలన్నారు. ఓటర్లకు ఓటర్ స్లిప్ తో పాటు తప్పకుండా ఏదో ఒక గుర్తింపు కార్డు ఉండాలన్నారు.ఓటింగ్ సమయంలో ఇతరులకు బ్యాలెట్ పేపర్ కనిపించకుండా ఏర్పాట్లు జరగాలని వెబ్ క్యాస్టింగ్ కెమెరాలు కూడా ఆ విధంగా అమర్చాలన్నారు. ఇతరులెవరూ 100 మీటర్ల మార్కింగ్ దాటి లోపలికి రాకుండా చూడాల్సి ఉంటుందన్నారు. ఈ ఎన్నికలను ప్రతి ఒక్కరు సీరియస్గా తీసుకొని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అన్నమయ్య జిల్లాలో మొత్తం 16 రూట్లలో 81 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో పట్టభద్ర ఓటర్లు 44432 మందికి 51 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు14909 మంది, పురుషులు29514 మంది ఇతరులు 9 మంది. ఉపాధ్యాయ ఓటర్లు3890 మందికి 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో మహిళలు1384 మంది, పురుషులు 2506 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. జిల్లాలో పట్టబదులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మహిళలు16293 మంది పురుషులు32020 మంది ఇతరులు 9 మంది మొత్తం 48,322 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

ఎన్నికలను సజావుగా నిర్వహించాలి
రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర- నందలూరు: రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య ఎమ్మెల్సీ ఎన్నిక లను సజావుగా నిర్వహించాలని అధికారులకు రాజం పేట సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ ఆదేశించారు. ఆదివారం సాయంత్రం మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మొత్తం తన పరిధిలో 13 పట్టభద్రులు, 9 ఉపాధ్యాయ మొత్తం 22 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలను సజావుగా నిర్వహిస్తామని అన్నారు. ఓటర్లకు అన్ని వసతులను కల్పించామని తెలిపారు. తాసిల్దార్ ఉదయ శంకర్ రాజు మాటాడుతూ మండలంలో 942 పట్టభద్రు లు, 75 ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని అన్నారు. ఆర్డీవో రిసెప్షన్ సెంటర్ నుంచి బ్యాలెట్ బాక్స్ లను సురక్షితం గా తరలించామని అన్నారు. ఉదయం 8 నుండి సాయం త్రం నాలుగు గంటల వరకు ఓటు హక్కును వినియోగిం చుకోవచ్చని అన్నారు. ఓటర్లు తప్పనిసరిగా ఏదో ఒక గుర్తింపు కార్డుతో హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్సై ప్రసాద్ రెడ్డి, ఏఎస్ఐ సుబ్బరాయుడు, మల్లికార్జున, వీఆర్వోలు చంద్రశేఖర్ రాజు, రాఘువ, హెడ్ కానిస్టేబుల్ లు రహీం, సుబ్బరాయుడు పోలీసులు దర్బార్ భాష, శ్రీనివాసరాజు, రవీంద్ర యాదవ్ పాల్గొన్నారు.

స్థల వివాదంలో ఘర్షణ.. ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని రాచపల్లి పంచాయతీ బీదవాండ్లపల్లి చెందిన గొళ్ళ భాస్కర్ నాయుడు అదే గ్రామానికి చెందిన గొళ్ల రాజగోపాల్ నాయుడులు స్థల వివాదంపై ఆదివారం ఇరువర్గాలు రాళ్లతో కట్టెలతో దాడి చేసుకున్నారని ఘర్షణ పడ్డారు. ఈ దాడిలో పలువురికి గాయాలైనట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాచపల్లి పంచాయతీ బీదవాళ్లపల్లికి చెందిన గొళ్ల భాస్కర్ నాయుడు. అదే గ్రామానికి చెందిన గోళ్ళ రాజగోపాల్ నాయుడులు స్థల విషయంపై ఇరు వర్గాల వారు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో గాయపడిన వారు లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఘర్షణ సంబంధించిన వివరాలు తెలియాల్సిన ఉందని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

17 మందికి కంటి ఆపరేషన్లు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్క పల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 17 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందులో అర్హులైన 17 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప్ గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,కంటి వైద్యులు సురేష్ బాబు,మహాలక్ష్మి, భార్గవి, ఆప్తాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన గంగమ్మ తిరుణాల

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రానికి సమీపంలోని బండ కాడ ఈడిగ పల్లి వద్ద వెలసి ఉన్న గంగమ్మ తిరుణాల అత్యంత వైభవంగా ముగిసింది తిరునాళ్ల భాగంగా శనివారం ఉదయం నుండి అభిషేకంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రి కథా కాలక్షేపం నిర్వహించి ఆదివారం ఉదయంతో తిరుణాల అత్యంత వైభవంగా ముగిసింది. తిరుణాలకు ఆహ్వానించడంతో ఎర్రపురెడ్డి అజయ్ రెడ్డి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ అజంతమ్మ లో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని సెలవులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మొక్కుబడులలో భాగంగా భక్తులు చాందిని బండ్లు కట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు బోనాలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలలి

విశాలాంధ్ర- మదనపల్లి రురల్: మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ మురళీకృష్ణ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కేశప్ప పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. స్టాటిక్ సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండి క్యు మెయింటెనెన్స్ చేయాలని ప్రతిఒక్క వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించి పోలింగ్ కేంద్రంలోనికి అనుమతించాలని ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోనికి అనుమతించరాదని పోలింగ్ కేంద్ర సమీపంలోనికి ఎలాంటి ప్రైవేటు వాహనాలను అనుమతించరాదని పోలింగ్ ఆఫీసర్ అనుమతి లేకుండా పోలింగ్ కేంద్రంలోనికి సిబ్బంది ఎవరు వెళ్ళరాదని ఆయన సూచించారు.మరియు స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ మొబైల్ పార్టీలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎన్నికల నియమావళికి సంబంధించినటు వంటి ఎస్పీ గారు తెలియపరిచిన అంశాలన్నింటిని కూడా సిబ్బందికి ఆయన వివరించారు.పోలీసు సిబ్బంది తప్పకుండా రాత్రిపూట పోలింగ్ కేంద్రాలలోనే బస చేయాలని ఎన్నికల బందోబస్తు విధులలో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణాపరమైన కఠిన చర్యలు తప్పవన్నారు.

144 సెక్షన్ అమలు : సిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలో ఈనెల 13 తేదీ న హెచ్ఎంఎం హైస్కూల్లో మూడు పోలింగ్ బూత్ లలో జరిగే పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాజంపేట డిఎస్పి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేశామని సిఐ ఎస్ విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పాత్రికేయులతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. గుంపులు గుంపులుగా ఉండరా దన్నారు. పట్టబద్రులు, ఉపాధ్యాయులు తగిన ఓటర్ స్లిప్పులు కలిగి ఉండాలన్నారు. ఓటు వేయడానికి వెళ్లె సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదన్నారు. పోలింగ్ కేంద్రం దగ్గర నుండి 100 మీటర్ల లోపు దుకాణాలన్ని మూసివేయాలన్నారు. గృహాలకు సంబంధించిన వారు మాత్రమే ఉండాలి, కొత్త వ్యక్తులు ఉండరాదన్నారు. కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగేందుకు రాజకీయ పార్టీల నాయకులు స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల నిబంధనలను, పోలీసు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా ఆదివారం ఉదయం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు వైసిపి జెండాను ఆవిష్కరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహా సోపేతమైన సంస్కరణలు ప్రవేశపెట్టారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హేమనవర్మ, జిల్లా కోఆప్షన్ నెంబర్ వైయస్ అన్వర్ భాష, వైసిపి స్టేట్ ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్,ఎపి టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, మాజీ జడ్పిటిసి మారెళ్ల రాజేశ్వరి, సర్పంచ్ శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, జెసిఎస్ కన్వీనర్ పల్లం రమేష్, మండల ప్రవీణ్ కుమార్, మహిళా కార్యకర్తలు అరుణ, శారద, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మండలి ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



విశాలాంధ్ర -రామాపురం: పశ్చిమ రాయలసీమ శాసన మండలి ఉపాధ్యాయ, పట్ట భద్రుల నియోజక వర్గాలకు సోమవారం జరగనున్న ఎన్నికల పోలింగ్ కోసం అవసరమైన ఏర్పాట్ల ను పూర్తి చేసామని మండల ఎన్నికల అధికారి, తహాశీల్దార్ వైయస్ సత్యానందం అన్నరు. రామాపురం మండల కేంద్రంలోని ఆర్సిఎం చర్చి స్కూల్ నందు రెండు పోలింగ్ కేంద్రల లో ఆదివారం ఉదయం నుంచి తహాశీల్దార్ వైయస్ సత్యానంద తమ సిబ్బందితో ఏర్పాట్లు చేశారు. మహిళలు, పురుషులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి రెండు పోలింగ్ కేంద్రాలలో వేర్వేరుగా క్యూ లైన్ లు సిద్ధం చేశారు.అక్కడ పోలింగ్ కు కావాల్సిన సౌకర్యాలు సిద్ధం చేశారు.పోలింగ్ సిబ్బంది ఆదివారం మధ్యాహ్నానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకుని సోమవారం జరిగే పోలింగ్ కు తమ సామాగ్రిని సిద్ధం చేసుకున్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామాపురం ఎస్ ఐ కొండారెడ్డి ఏ ఎస్ఐలు శర్మాలు లతో కలిసి పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. 730 మంది ఓటర్లు పట్టుభద్రులు 41మంది ఉపాధ్యాయులు ఎన్నికలలో ఓటు హక్కు కలిగి ఉన్నారు.

ఎమ్మెల్యే అయిన బస్టాండు భాషా మార్చుకోరా
నారా లోకేష్ పై విమర్శలు తిప్పికొట్టిన ఆర్‌జే వెంకటేష్

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: ప్రజా ప్రతినిధిగా వుండి బస్టాండు బాషా మాట్లాడడం ఎమ్మెల్యే నవాజ్ బాషకు తగదని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నిమ్మనపల్లె సర్కిల్ వద్ద టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆర్‌జే వెంకటేష్ తోపాటు విజయమ్మ, నవీన్ చౌదరి, గణేష్ బాబు, మల్లికార్జున, రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌జే వెంకటేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీగా, టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి హెూదాలో నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నాడని వివరించారు. ఎమ్మెల్యే నవాజ్ బాష చేసిన విమర్శలకు దీటుగా స్పందించారు. అభివృద్ధి డి.యన్.ఏ గురించి మాట్లాడే ముందు వాళ్ల డి.యన్.ఏ ఏమిటో తెలుసుకోవాలని హితవు పలికారు. అమ్మ మున్సిపల్ చైయిర్ పర్సన్ నారా లోకేష్ పాదయాత్ర యుగళగీతం కాదు తల్లి యువగళం ఇది కూడా తెలియకుండా మాట్లాడటం నీకే చెల్లిందన్నారు. చివరలో ప్రజాప్రతినిధుల చిలక్కోట్టుడు అంటూ కామెంట్ చేశారు.

పేదలకోసమే ఆవిర్భవించిన పార్టీ వైసీపీ

విశాలాంధ్ర-చిట్వేలి : 13 సంవత్సరాల క్రితం పేదల అభ్యున్నతి కోసం వైఎస్సార్ సీపీని ఏర్పాటుచేసి పెదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని మండల కన్వీనర్ చెవ్వు. శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. 12వ సంతాలు పూర్తి చేసుకొని 13వ వసంతం లోకి అడుగిడుతున్న సందర్భంగా మాజీ సర్పంచ్ చౌడవరం. రఘురామిరెడ్డి ఎస్టేట్ లో ఆదివారం వైసిపి నాయకులు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమా మహేశ్వరరెడ్డి, మలిశెట్టి. వెంకటరమణ, లింగం. లక్ష్మీకర్, రమణారెడ్డి, జయరామిరెడ్డి, నాగిరెడ్డి, మంద. నాగేశ్వర, ఈశ్వరయ్య, పద్మాకర్, రాముడు, లోకేష్, కనకరాజ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో బోల్తా పడి బాలుడికి తీవ్ర గాయాలు..

విశాలాంధ్ర- మదనపల్లి: ఆటో బోల్తా పడి ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనకు సంబంధించి పోలీసుల కథను మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. బి.కొత్తకోట మండలం, మొగసాల మర్రిలో కాపురం ఉంటున్న లక్ష్మీదేవిని చూడటానికి మదనపల్లి మండలం బార్లపల్లి కి చెందిన రమేష్ తన ఇద్దరి బిడ్డలతో కలసి ఆటోలో శనివారం అక్కగారి ఊరైన మొగసాల మర్రి కి వెళ్ళాడు. రాత్రి అక్కడే ఉండి ఆదివారం తిరిగి స్వగ్రామానికి అక్క లక్ష్మీదేవి ఆమె పిల్లలను పుట్టినింటికి ఆటోలో తీసుకుని బయల్దేరాడు. ఆటో మార్గమధ్యంలోని మదనపల్లె వేపమాను వద్ద కు రాగానే ఎదురుగా వచ్చిన ఆర్టీసి బస్సును తప్పించబోయి ఆటో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో అక్క లక్ష్మీదేవి కుమారుడు (బావమరిది) ఖగేష్(10) తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని స్థానికులు హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సల అనంతరం బాలుని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్ల సలహా మేరకు వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మదనపల్లి రూరల్ పోలీసులు తెలిపారు.

గొర్రెలకు నష్ట పరిహారం చెల్లించాలి



విశాలాంధ్ర- రాయచోటిటౌన్: చిన్న మండ్యెం మండలం చిన్నర్సుపల్లి గ్రామంలో గత 10 రోజులుగా రాత్రి పూట గొర్రెల మంద మీద కుక్కలు దాడి చేసి గొర్రెలను చంపుతున్నాయని చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని, గొర్రెల పెంపకం దారుల కుటుంబాలను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఆ మేరకు ఆదివారం చిన్నర్సుపల్లిలో గొర్రెల పెంపకం దారులతో ఏపీ రైతు సంఘం, ఏఐటీయూసీ నాయకులు కలిసి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాలుగా గొర్రెల పెంపకం వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని గత పది రోజులుగా చిన్నర్సుపల్లిలో గొర్రెల మందిపై రాత్రి పూట కుక్కల గుంపు వచ్చి దాడి చేసి గాయపరిచి చంపేస్తున్నా పంచాయతీ అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు. శనివారం రాత్రి రమణ అనే గొర్రెల పెంపకం దారుని దొడ్డిలో కుక్కల గుంపు చొరబడి 13 గొర్రెలను చంపేయడం కారనంగా దాదాపు 1,50,000 వరకు నష్టం జరిగిందని, ఇంకా అనేక మంది మందలో కుక్కలు పడి గొర్రలను చంపేస్తున్నాయని తక్షణమే పంచాయతీ అధికారులు కుక్కలను పట్టుకొని గొర్రెలు కుక్కల దాడికి గురి కాకుండా చర్యలు చేపట్టాలని, గొర్రెల పెంపకం దారులను ఆదుకోవాలని కోరారు. ఈ విషయమై గొర్రెల పెంపకం దారులతో జిల్లా కలెక్టర్ ను కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.రమణ నాగముణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి : ఏఇఆర్ఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఈనెల 13 న సోమవారం ఉదయం 8 గంటల నుండి హెచ్ ఎంఎం హైస్కూల్లో జరిగే పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన 3 పోలింగ్ బూత్ లవద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. రామమోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా రికార్డు చేయడం జరుగుతుందన్నారు. పట్టద్రులు, ఉపాధ్యాయులు మొత్తం 2500 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు ను వినియోగించు కావాలని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కోరారు.

పేదల కోసం పుట్టిన పార్టీ వైసీపీ

విశాలాంధ్ర - పీలేరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో 12 ఏళ్ల క్రితం పేదల కోసం పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని లోకసభ ప్యానల్ స్పీకర్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వాల్మీకిపురంలో ఆదివారం జరిగిన వైసీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ యువత, శ్రామికులు, రైతులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పేద వర్గాల సంక్షేమం వైసీపీతోనే సాధ్యమన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి తన ఆదర్శవంతమైన పరిపాలనా విధానాలతో పరిపాలనలో సంక్షేమ విప్లవాన్ని తీసుకువచ్చారని , అవినీతిని, దళారుల దందాలను అంతం చేసి సుపరిపాలన అందిస్తున్నారని చెప్పారు. తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బాటలో పయనిస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని, విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ఎందుకు నిదర్శనం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుతోందని , విద్యా, వైద్య రంగాలు ఎంతో పురోభివృద్ధిని సాధించాయని, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ తదితర సౌకర్యాలను క్షేత్రస్థాయిలో అందుబాటులోకి తెచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి,మాజీ జడ్పిటిసి చింతల శివానందరెడ్డి , మండల వైసీపీ కన్వీనర్ నీళ్ల భాస్కర్, సర్పంచులు గంగులమ్మ , ముని భాస్కర్,ఉప సర్పంచ్ కేశవరెడ్డి, మైనారిటీ నాయకుడు అబ్దుల్ కలీమ్, నాయకులు శ్రీధర్ రాయల్, మదన్మోహన్ రెడ్డి , రవి, రవీంద్రారెడ్డి, మహబూబ్ బాషా, సైఫుల్లా, రాయుడు, కువైట్ ఇబ్రహీం, సత్య పాల్గొన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన ఆఫూ మొహిద్దీన్

విశాలాంధ్ర కలికిరి: వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి నీ స్వగృహం తిరుపతి నందు వై సి పి రాష్ట్ర సెక్రటరీ ఆఫూ మొహిద్దీన్ యమ్ పి ని కలిసి,మర్యాద పూర్వకంగా పుష్ప గుచ్చాలు అందించి , ఆఫూ మొహిద్దీన్ పీలేరు నియోజకవర్గం అభివృద్ధి కొరకు సంభాషించారు. సంధాని భాష దర్గా కమిటీ ప్రెసిడెంట్ , ముతవల్లి మస్తాన్ వల్లీ, రషీద్ సాహెబ్, మౌల్లా సాహెబ్ మరియు బాబ్జాన్ సాహెబ్ తదితరులు కలిసి వాల్మీకి పురం నందు ఊరుసు మహెూత్సవం కు యమ్ పి మిథున్ రెడ్డి ని మార్చి 16,17,18 తేదీలలో జరిగే ఊరుసుకు ఆహ్వానించారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: రాయచోటి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలును ఆపార్టీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పార్టీ జెండా ఎగురవేశారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి,మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మండల బిసి నాయకులు పల్లపు రమేష్,మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్,వ్యవసాయ జిల్లా సలహా మండలి సభ్యుడు దిన్నెపాడు రవిరాజు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ భాస్కర్, కొలిమి ఛాన్ బాష,ఆసీఫ్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్, ఎస్ పి ఎస్ రిజ్వాన్,కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,జానం రవీంద్ర యాదవ్ గౌస్ ఖాన్,షబ్బీర్, అల్తాఫ్, రియాజ్, అన్నా సలీం, రియాజుర్ రెహమాన్, అజ్మతుల్లా, కో ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి,ఆసీఫ్ అలీఖాన్, ఖాదర్ వలీ పాల్గొన్నారు.

వరి నాట్లు దున్నేశారని ఫిర్యాదు



విశాలాంధ్ర - సుండుపల్లి : తాము తమ పొలంలో నాటుకున్న వరి నాట్లను అదే గ్రామానికి చెందిన కొందరు దౌర్జన్యంగా దున్నేశారని మండల పరిదిలోని ముదుంపాడు పంచాయతీ కురవపల్లెకు చెందిన రాచవీటి వెంకటసుబ్బమ్మ సుండుపల్లి ఎస్ఐ రామకృష్ణకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ వంశ పారంపరంగా ఉన్న భూమిలో పంట సాగుకు గత కొన్ని రోజులుగా పొలము రెడీ చేసుకుని వరి నాట్లు వేసుకోగా కామిని రవి మరి కొందరు కలిసి ట్రాక్టర్‌తో వరి నాట్లను దున్నివేశారని పోలీసులకిచ్చిన ఫిర్యాదులో వెంకటసుబ్బమ్మ తెలిపారు.